విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**<u>పత్రికా ప్రకటన</u>** **<u>తేది.08.09.2018.</u>**

## <u>ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్</u>

ది. 07.09.2018 వ తేదిన కమిషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ సిటి శ్రీ. సిహెచ్. డి. తిరుమలరావు ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ. కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో మరియు ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. వై. రవి శంకర్ రెడ్డి గారి సారథ్యంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు ది. 07.09.2018 తేది రాత్రి 9.30 నుండి 11.30 గంటల వరకు విజయవాడ సిటీలోని 11 ముఖ్య కూడళ్ళనందు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలైన 1. ఘాట్ రోడ్ టోల్ గేటు 2. వై.వి.రావు ఎస్టేట్ 3. నేతాజీ బ్రిడ్జి 4. వారధి 5. బుడమేరు జంక్షన్ 6. ఫుడ్ జంక్షన్ 7. పడవలరేవు 8. ఎనికెపాడు 100 ఫీట్ రోడ్ 9. చౌదరి హొటల్ సెంటర్ 10. ఎన్. టి. ఆర్ సర్కిల్ 11. గన్నవరం సెంటర్ వద్ద రాత్రి 9.30 నుండి 11.30 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది వాహనదరులపై స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మధ్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను ఆపిన 159 మోటార్ సైకిళ్ళు, 15 ఆటోలు, 12 కార్లు, 5 లారీ, 1 టాటా ఏస్ మొత్తం 192 వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఇందులో భాగంగా మధ్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను సీజ్ చేసి, వాహనాలను నడుపుతున్న వారి పైన చట్టప్రకారం చర్య తీసుకోవటం జరుగుతుంది. 2018 వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 4926 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, మధ్యం సేవించి వాహనములను నడుపుతున్న 138 మందికి కోర్ట్ జైలు శిక్షా విధించటం జరిగింది మరియు మధ్యం సేవించి వాహనములను నడుపుతూ పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 49,73,000/- ల ను జరిమానా విధించటం జరిగింది. ఇప్పటివరకు మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 2066 మంది యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ను మరియు 217 మంది యొక్క ఆటో పెర్మిట్లను రద్దు చేయమని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్, విజయవాడ వారికీ సిఫారస్సు చేయటమైనది. కావున మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడుట వలన వారి డ్రైవింగ్ లైసెన్స్ లేదా పర్మిట్ రద్దు అవుతుంది దీని వలన జీవనోపాదిని కోల్పోయిన వారు అవుతారు. కావున మధ్యం సేవించి వాహనములను నడుపరాదు.

ఈ కార్యక్రమంలో మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 192 మందికి ఈ రోజు ది. 08.09.2018 వ తేది మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గంటల వరకు విజయవాడ సిటీ బందర్ రోడ్ లోని కే.యస్.వ్యాస కాంప్లెక్స్ లోట్రాఫిక్ డి.సి.పి శ్రీ. వై. రవి శంకర్ రెడ్డి గారు, డాక్టర్ శ్రీ. రవి రామ్ గారు, మెడికల్ ఆఫీస్, పోలీస్ మెడికేర్ సెంటర్, ప్రొఫెసర్ శ్రీ. పామర్తి కృష్ణ దాసు గారు, సైకియాట్రిస్ట్, శ్రీ. రవి కుమార్ గారు, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు మరియు ట్రాఫిక్ ఎ.సి.పి శ్రీ. ఎం. శివ రామిరెడ్డి గార్ల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. వై. రవి శంకర్ రెడ్డి గారు, ఏ.డి.సి.పి శ్రీ. నాగరాజు గారు, ఏ.సి.పి లు శ్రీ. మురళి కృష్ణ గారు, శ్రీ. ఎం. శివ రామిరెడ్డి గారు, శ్రీ. రమేష్ గారు ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

* * * * * * * *